GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

టీ-మీడియా ఆన్‌లైన్ సర్వీసెస్

కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ నిబంధనలు ప్రకారం మీడియా (యూట్యూబ్‌లు, వెబ్‌సైట్‌లు, ఈ పేపర్స్ తదితర) గుర్తింపు కోసం చట్టపరమైన ఇబ్బంది లేకుండా అవసరం అయిన సర్టిఫికేట్లు దరఖాస్తులు ప్రాసెసింగ్ చేయబడును.

నోట్ : ప్రింట్ పేపర్ ఆర్ఎన్ఐ కి ఆన్‌లైన్ దరఖాస్తు ప్రాసెసింగ్ చేయబడును.

టీ- మీడియా ఆన్‌లైన్ సర్వీసెస్ : 8500515365

సంపుటి : 6 | సంచిక : 306 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం 27-06-2024 | పేజీలు : 3

లోక్‌సభ స్పీకర్‌గా

ఓం బిర్లా..

-మూజువాణి ఓటింగ్‌తో ఎన్నికైనట్లు ప్రొటెం స్పీకర్ ప్రకటన

టీ మీడియా,జూన్ 25,ఢిల్లీ:లోక్‌సభ నూత స్పీకర్‌గా ఓం బిర్లా మరోసారి ఎన్నికయ్యారు. నాటకీయ పరిణామాల మధ్య కాంగ్రెస్ అభ్యర్థి కె.సురేష్‌పై విజయం సాధించారు. మూజువాణి ఓటుతో స్పీకర్‌గా ఓం బిర్లా ఎన్నికయ్యారు. లోక్‌సభ సమావేశాలు మూడో రోజు బుధవారం ప్రారంభమయ్యాయి. మొదట కొత్తగా ఎన్నికైన ఎంపీల చేత ప్రొటెం స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం స్పీకర్ ఎన్నిక చేపట్టారు. మరోసారి లోక్‌సభ స్పీకర్‌గా ఓంబిర్లా ఎన్నికైనట్లు ప్రొటెం స్పీకర్ ప్రకటించారు.అంతకు ముందు స్పీకర్‌గా ఓం బిర్లాను ప్రతిపాదిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ లోక్‌సభలో తీర్మానం ప్రవేశ పెట్టారు. ఈ తీర్మానాన్ని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సహా పలువురు ఎన్డీయే ఎంపీలు బలపరిచారు. మరోవైపు ఇండియా కూటమి తరఫున కె.సురేష్ పేరును ప్రతిపాదించారు. దీంతో స్పీకర్ ఎన్నిక ప్రక్రియను ప్రారంభించారు. ఎంపీలు మూజువాణి ఓటుతో స్పీకర్‌గా ఓంబిర్లాను ఎన్నుకున్నారు.18 వ లోక్‌సభ స్పీకర్ పదవికి ఓం బిర్లాను ఎన్‌డిఎ తన అభ్యర్థిగా ప్రకటించింది. భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడిగా, 17వ లోక్‌సభలో స్పీకర్ పదవిని కూడా నిర్వహించారు. రాజస్థాన్‌లోని కోట బుండి స్థానం నుంచి ఆయన మూడోసారి ఎంపీగా ఎన్నికయ్యారు. లోక్‌సభ స్పీకర్ ఎన్నికలో ఓం బిర్లా గెలించి చరిత్ర సృష్టించారు. దేశ చరిత్రలో ఇప్పటి వరకు వరుసగా రెండు సార్లు స్పీకర్‌గా ఎన్నికై ఘనత సాధించారు.

ఓం బిర్లా రాజకీయ జీవితం

ఓం బిర్లా రాజస్థాన్‌లోని కోటాకు చెందినవారు. కోట బండి లోక్‌సభ స్థానం నుంచి ఆయన మూడోసారి లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించారు. బీజేపీపై తిరుగుబాటు చేసి కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే ప్రహ్లాద్ గుంజన్‌పై 41,974 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2003 నుంచి ఓం బిర్లా ఏ ఎన్నికల్లోనూ ఓడిపోలేదు. 2003లో తొలిసారిగా కోటాలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. 2008లో కోటా సౌత్ స్థానం నుంచి కాంగ్రెస్ నేత శాంతి ధరివాల్‌పై విజయం సాధించారు. 2013లో కోటా సౌత్ స్థానం నుంచి మూడోసారి గెలుపొందారు.

ఇప్పటి వరకు

అయితే 2014లో తొలిసారిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు అంటే 2019, 2024లో విజయం సాధిస్తు వచ్చారు. 2019లో బీజేపీ ఆయనను స్పీకర్‌గా చేయడంతో అందరూ ఆశ్చర్యపోయారు. సుదీర్ఘ పార్లమెంటరీ అనుభవం లేకపోయినా ఓం బిర్లా సభను నడిపిన తీరు ప్రశంసనీయం. ఓం బిర్లా హయాంలో ఆర్టికల్ 370 రద్దు, పౌరసత్వ సవరణ చట్టం మూడు క్రిమినల్ చట్టాల అమలుతో సహా అనేక ముఖ్యమైన పనులు జరిగాయి. ఆయన పదవీకాలంలో లోక్‌సభ డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకోలేదు.

వ్యక్తిగత జీవితం

ఓం బిర్లా 1962 నవంబర్ 23న రాజస్థాన్‌లోని కోటాలో జన్మించారు. ఆయన తండ్రి పేరు శ్రీ కృష్ణ బిర్లా, తల్లి పేరు శ్రీమతి శకుంతలా దేవి. మార్చి 11, 1991న, ఆయన డాక్టర్ అమితా బిర్లాను వివాహం చేసుకున్నాడు. వీరికి ఆకాంక్ష, అంజలి బిర్లా అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఓం బిర్లా విద్యాభ్యాసం 1986లో మహర్షి దయానంద్ సరస్వతి విశ్వవిద్యాలయం నుంచి ఏం కాం డిగ్రీ పూర్తి చేశారు

కేంద్ర మంత్రి గడ్కరీతో...

రేవంత్ బృందం భేటి

-రాష్ట్ర ప్రాజెక్ట్ లపై చర్చ

టీ మీడియా,జూన్ 26 ,ఢిల్లీ:కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి హరిచందన, ఇంజనీర్ ఇన్ చీఫ్ గణపతి రెడ్డి, కేంద్ర ఉపరితల రవాణా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.రాష్ట్ర రహదారులపై సమావేశం సుదీర్ఘంగా కొనసాగింది. రాష్ట్రంలో జాతీయ రహదారులు, ఫ్లై ఓవర్ల నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్డు సహా పలు అభివృద్ధి ప్రాజెక్టులపై గడ్కరీతో సీఎం బృందం చర్చించింది. ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రోడ్ల అభివృద్ధితోపాటు, అంతర్జాతీయ సంస్థల నుంచి రావాల్సిన నిధుల గురించి చర్చించినట్లు సమాచారం. రాష్ట్రంలో ఉన్న రహదారులపై సుధీర్ఘంగా చర్చ జరిగింది.అనంతరం డ్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ఈ సమావేశ వివరాలను మీడియాకు తెలిపారు. , తెలంగాణ రాష్ట్రానికి కావాల్సిన రోడ్ల నెట్వర్క్ కావాల్సి అంశాలపై భారత రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితీన్ గడ్కరీకి ప్రెజెంటేషన్ ఇచ్చారు. . రీజనల్ రింగ్ రోడ్డుపై లోతుగా చర్చించామని, దానిపై వెంటనే పనులు చేపడతామని హామీ ఇచ్చినట్లు చెప్పారు%ొ% అలాగే, విజయవాడ- హైదరాబాద్ రోడ్డుకు తొందరగా టెండర్లను పిల్చేందుకు సైతం గడ్కరీ అంగీకరించారు అని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్- కల్వకుర్తి రోడ్లతో పాటు ఇతర రోడ్లపై కూడా సుధీర్ఘంగా చర్చ జరిగిందన్నారు. ఇక, రాష్ట్ర ప్రభుత్వం నుంచి కావాల్సిన అన్ని సహాయక సదుపాయాలు కలిపిస్తామని గడ్కరీకి చెప్పామన్నారు.. వారం రోజుల్లో హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో లో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహిస్తామని అంటూ .. అలాగే, తెలంగాణ అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి ధన్యవాదాలు చెప్పారు.

సింపుల్ గవర్నమెంట్ ఎఫెక్టివ్

గవర్నెన్స్ నా విధానం

- **కుప్పం అభివృద్ధికి సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి**
- **రౌడీయిజం, గంజాయి, అక్రమాలు కనిపించకూడదు**
- **తప్పుడు రౌడీ షీట్లు ఎత్తేవేయండి**



టీ మీడియా,జూన్ 26 , కుప్పం: పేదరిక నిర్మూలనకు కుప్పం నియోజకవర్గం నుండే శ్రీకారం చుట్టబోతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పేదరికం లేని సమాజం కోసం వేసే తొలి అడుగు కుప్పం నుంచే మొదలు పెట్టనున్నట్లు తెలిపారు. పేదరికం లేని గ్రామం, మండలం, నియోజకవర్గంగా ముందు కుప్పాన్ని తయారు చేస్తామన్నారు. దీని కోసం ఒక ప్రణాళికతో అధికారులు పనిచేయాలన్నారు. సింపుల్ గవర్నమెంట్ ఎఫెక్టివ్ గవర్నెన్స్ తన విధామని అధికారులకు తెలియజేశారు. గత అడ్మినిస్ట్రేషన్ కు ఇప్పటికీ చాలా వ్యత్యాసం ఉంబోతుందని సీఎం అన్నారు. అధికారులు ఫిజికల్ వర్క్యువల్ పని విధానాలకు సిద్ధపడాలన్నారు. బలవంతపు జనసమీకరణతో పెద్ద పెద్దమీటింగ్ లు, భారీ కాన్వాయ్ లతో సైరన్ల మోతతో హంగామాలు తమ ప్రభుత్వంలో ఉండవని చెప్పారు. సాయంత్రం 6 గంటల తర్వాత సమావేశాలు వద్దని మంత్రులకు కూడా ఇప్పటికే చెప్పానన్నారు. అధికారుల కూడా ఫాస్ట్ గా రియాక్ట్ అవ్వాలి, ఎఫెక్టివ్ గా కార్యక్రమాలు ఉండాలని సీఎం సూచించారు. కుప్పం అతిథి గృహంలో చిత్తూరు జిల్లా, నియోజకవర్గ అధికారులతో బుధవారం సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు.రానున్న రోజుల్లో అమలు చేయబోయే ప్రణాళికపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కుప్పం సమగ్ర అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. తన ప్రాధాన్యం, ఆలోచనలు, నిర్ణయాలకు అనుగుణంగా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. సమీక్షంలో చంద్రబాబునాయుడు మాట్లాడుతూ%ొ% కుప్పంలో రౌడీయిజం, హింస, గంజాయి, అక్రమాలు ఎట్టి పరిస్థితుల్లో కనిపించకూడదన్నారు. రాజకీయ ప్రోద్బలంతో పెట్టిన తప్పుడు రౌడీ షీట్లు ఎత్తి వేయాలన్నారు. రౌడీయిజం చేసే వారి పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. గత 5 ఏళ్లు అధికారులు మనసు చంపుకుని పనిచేశారు. వైసీపీ నేతల పైశాచిక ఆనందానికి కొందరు అధికారులు సహకరించారన్నారు. నా సొంత నియోజకవర్గానికి నేను రాలేని, మాట్లాడలేని పరిస్థితిని గత ఐదేళ్లలో కల్పించారు. తనపైన హత్యాయత్నం కేసు పెట్టారు. 2019 వరకు తనపై ఒక్క కేసు కూడా లేదు. కానీ గత 5 ఏళ్లలో అక్రమ కేసులు అనేకంగా పెట్టారన్నారు. ప్రభుత్వ వ్యవస్థలు నాశనం అవ్వడంపై నేను చాలా బాధపడ్డానన్నారు. కుప్పంలో మళ్లీ ప్రశాంతమైన వాతావరణం రావాలని సీఎం చంద్రబాబు అన్నారు.

మార్పు కనిపించాలి..

కుప్పం నియోజకవర్గంలో కొన్ని సమస్యలు సవాళ్లు విసురు తున్నాయి. తాగునీటి సమస్యను పరిష్కరించాలి. ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా ఇంటింటికీ తాగునీరివ్వడంతో పాటు, హంద్రీనీవా కాల్వ పనులు పూర్తికి ప్రణాళిక సిద్ధం చేయండన్నారు. వ్యవసాయంలో మెరుగైన విధానాలు తీసుకురావాలి. డైరీ, మిల్క్, సిల్క్, హనీ ఉత్పత్తులకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కుప్పానికి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు తెస్తాం. ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థల ద్వారా కుప్పాన్ని ఎడ్యుకేషన్ హబ్ చేస్తామన్నారు. యువతలో నైపుణ్యాన్ని లెక్కించేందుకు, అవకాశాలు కల్పించేందుకు, వారిలో నైపుణ్యం పెంచేందుకు ప్రత్యేక ప్రాణాళిక అమలు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. రైతులకు సబ్సిడీలు అందించడంపై దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం సూచించారు. ప్రతి డిపార్ట్ మెంట్ నుంచి పక్కా ప్రణాళికతో రావాలని నెలల వ్యవధిలోనే కుప్పంలో మార్పు చూపించాలని అధికారులకు, సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు.

గురుకులాల్లో బ్యాక్‌లాగ్ లు

భర్తీ చేయండి

-సి ఎం రేవంత్ ఇంటి ముందు నిరసన

టీ మీడియా,జూన్ 26,హైద్రాబాద్ :
గురుకులాల్లో బ్యాక్‌లాగ్ పేరుతో పోస్టులు ఖాళీ పెట్టకుండా నోటిఫికేషన్ లో ఇచ్చిన ఉద్యోగాలన్నీ భర్తీ చేయాలని గురకుల అభ్యర్థులు డిమాండ్ చేశారు.బుధవారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి ఎదుట పలువురు గురుకుల అభ్యర్థులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఢిల్లీలో ఉండటంతో ఇంటి వద్ద ఆయన ఫ్లెక్సీకి గురుకుల అభ్యర్థులు వినతి పత్రం ఇచ్చారు. ఈ క్రమంలోనే మహిళా అభ్యర్థులు మోకాళ్లపై నిల్చొని కొంగుచాచి ఉద్యోగాలు బ్యాక్‌లాగ్ లో పెట్టొద్దని అర్థించారు.

ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ.. గురుకులాల్లో 9,210 టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు ఇచ్చారని, వాటిలో 2 వేల ఉద్యోగాలకు పైగా బ్యాక్‌లాగ్ పేరుతో భర్తీ చేయకుండా పెండింగ్ లో పెడుతున్నారని వెల్లడించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగాలను బ్యాక్‌లాగ్ పేరుతో భర్తీ చేయకుండా పెండింగ్‌లో విద్యాబోధనపై ప్రభావం చూపుతుందన్నారు. అన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తే తమకూ న్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సచివాలయం ముందు ఉద్రిక్తత
టీ మీడియా,జూన్ 26,హైదరాబాద్: లో ఉన్న సచివాలయం ముందు ఉద్రిక్తవాతావరణం నెలకొంది. రాష్ట్రంలో మహిళలపై వరుసగా జరుగుతున్న దాడులను ఖండిస్తూ..తెలంగాణలో మహిళలకు భద్రత కరువైందని.. నిరసిస్తూ బీజేపీ మహిళా మోర్చ సచివాలయం వద్ద నిరసనకు దిగింది. అనంతరం సెక్రటేరియట్ లోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు మహిళా మోర్చ నేతలను అడ్డుకున్నారు.దీంతో పోలీసులు, బీజేపీ నేతల మధ్య తోపులాట చోటుచేసుకుంది. దీంతో అప్రమత్తమైన పోలీసులు బీజేపీ మహిళా నేతలను అదుపులోకితీసుకున్నారు.సందర్భంగాబీజేపీమహిళ ామోర్చసభ్యులుమీడియాతోమాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వంహయాంలోమహిళలకురక్షణకరువైందని.. శాంతిభద్రతలను కాపాడే కీలకమైన హెూంశాఖ మంత్రి పదవి నేటికి కాలీగా ఉండటం విడ్డూరంగా ఉందని.. మహిళల బద్రతను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ క్రమంలో మహిళా నేతలను పోలీలు బలవంతంగా అక్కడినుంచి తరలించే ప్రయత్నం చేయడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

చిరుత పులి సంచారం

-భయం గుప్పిట్లో పచ్చర్ల, మహానంది ప్రజలు..

-అనుక్షణం భయం భయం..

మిగతా 2 లో

టీ మీడియా, జూన్ 26, మహానంది:
నల్లమల అటవీ పరిసర గ్రామాల ప్రజలు గత కొద్ది రోజులుగా చిరుత పేరు వింటే హడలిపోతున్న పరిస్థితి నెలకొంది. రాత్రి వేళల్లో గాని తెల్లవారుజామున గాని చిరుత పులి ఎక్కడ దాడి చేస్తిందో అని, గ్రామస్తులు బిక్కుబిక్కుమంటు జీవనం సాగిస్తున్న పరిస్థితి.

అప్రమత్తంగా ఉండండి.

-ఎమ్మెల్యేలకు కేసీఆర్ సూచన..

-ఫిరాయింపుదారులపై స్పీకర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు

టీ మీడియా, జూన్ 26, హైదరాబాద్ :బీఆర్ఎస్ టార్గెట్‌గా కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ కంటిన్యూ అవుతుండటం, పార్టీ ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాసరెడ్డి, సంజయ్ కాంగ్రెస్‌లో చేరడంతో బీఆర్ఎస్ నాయకత్వం అలర్ట్ అయ్యింది. వలసలను ఆపేందుకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యూహాలకు పదునుపెడుతున్నారు. ఈ తరుణంలోనే కేసీఆర్ పలువురు ఎమ్మెల్యేలతో ఫాంహౌస్ లో బుధవారం సమావేశమయ్యారు. మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, కాలేరు వెంకటేష్, సుధీర్ రెడ్డి, లక్ష్మారెడ్డి తో ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ చర్చలు జరిపారు. పార్టీ మారుతున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని కేసీఆర్ వారికి సూచించారు. ఎవరూ తొందర పడొద్దని. భవిష్యత్ బీఆర్ఎస్ పార్టీదేనని దిశానిర్దేశం చేశారు.ఇదిలాఉంటే.. కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని.. మెయిల్, పోస్ట్ ద్వారా బీఆర్ఎస్ పార్టీ ఫిర్యాదు చేసింది.. పార్టీ ఫిరాయించి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై స్పీకర్‌కు ఫిర్యాదు చేశామని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ కండువా కప్పుకున్న పోచారం, సంజయ్, కడియం శ్రీహరితో పాటు, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావుపై మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశామన్నారు.స్పీకర్ అపాయింట్‌మెంట్ అడిగితే స్పందించకపోవడంతో మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశామని జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీ మారడమంటే ఓట్లేసి గెలిపించిన ప్రజలను మోసం చేయడమేనని జగదీష్‌రెడ్డి ఫైర్ అయ్యారు. ఎట్టి పరిస్థితుల్లో ఫిరాయింపులను ప్రోత్సహించమని ఎన్నికలకు ముందు చెప్పిన కాంగ్రెస్.. ఇప్పుడు తమ పార్టీ ఎమ్మెల్యేలను ఎలా చేర్చుకుంటున్నారంటూ నిలదీశారు. పార్టీ మారిన నేతలపై అనర్హత వేటు పడే వరకు పోరాటం చేస్తామంటూ స్పష్టంచేశారు.

చిరుత పులి సంచారం

-భయం గుప్పిట్లో పచ్చర్ల, మహానంది ప్రజలు..

-అనుక్షణం భయం భయం..

టీ మీడియా, జూన్ 26, మహానంది: నల్లమల అటవీ పరిసర గ్రామాల ప్రజలు గత కొద్ది రోజులుగా చిరుత పేరు వింటే హడలిపోతున్న పరిస్థితి నెలకొంది. రాత్రి వేళల్లో గాని తెల్లవారుజామున గాని చిరుత పులి ఎక్కడ దాడి చేస్తిందో అని, గ్రామస్తులు బిక్కుబిక్కుమంటు జీవనం సాగిస్తున్న పరిస్థితి. ఈ చిరుత సంచారంతో నల్లమల అటవీ ప్రాంతాన్ని ఆనుకొని ఉన్న గ్రామాల ప్రజలు తెల్లవార్లు జాగారమే చేయాల్సి వస్తుంది. నంద్యాల-గిద్దలూరు నల్లమల ఘాట్ రోడ్డులోని పచ్చర్ల గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ మెహరున్నీసాపై తాజాగా చిరుతపులి దాడి చేసి చంపివేసిన సంఘటన స్థానికులను కలచివేసింది. వంట చెరుకు కోసం అటవీ ప్రాంతానికి వెళ్లిన ఆమెపై చిరుతపులి దాడి చేయడంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. ఇదిలా ఉండగా మహానందిలో క్షేత్రంలోనూ గత పదిహేను రోజులుగా చిరుతపులి సంచారంతో ,ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు. నంద్యాల,ప్రకాశం జిల్లాల సరిహద్దుల్లోని నల్లమల అడవి పరిసరాల్లో ఉన్న గ్రామాల సమీపంలో చిరుతపులులు సంచరిస్తున్నాయి. నెలరోజుల వ్యవధిలోనే ఐదు మంది చిరుతపులి దాడిలో గాయపడ్డారు. ఇటీవల అటవీశాఖలోని లెపర్డ్ బేస్ క్యాంపులో విధులు నిర్వహించే మహానంది గ్రామానికి చెందిన అజీమ్ బాషాపై చిరుత దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన విషయం తెలిసిందే. ఆ సంఘటన మరువక ముందే,నంద్యాల -గిద్దలూరు మార్గంలోని అటవీ చెక్ పోస్టు వద్ద విధుల్లో ఉన్న ఉద్యోగి దస్తగిరిపై చిరుత దాడి చేసి గాయపరిచింది. తరువాత చత్తీస్ ఘడ్ నుంచి రైల్వే పనులకు వచ్చిన పాండే అనే 12 సంవత్సరాల బాలికపై కూడా చిరుత దాడి చేసి గాయపరిచింది. సిరివెళ్ల మండలం పచ్చర్ల గ్రామంలోని షేక్ బి నిద్రిస్తుండగా చిరుత పులి దాడి చేసి గాయపరిచింది. ఇది మరవక ముందే మంగళవారం అదే గ్రామానికి చెందిన షేక్ మెహరీన్ బీ వంట చెరుకు నిమిత్తం అడవిలోకి వెళ్ళగా చిరుత దాడి చేసి చంపి వేసిన సంఘటన గ్రామస్తులను తీవ్రంగా కలచివేసింది. చిరుతను బంధించాలంటూ అధికారులను స్థానికులు వేడుకుంటున్నారు. చిరుత సంచారంతో ఇళ్ల నుంచి బయటకు వెళ్లాలంటేనే ప్రజలు హడలిపోతున్నారు.

ఇదిలా ఉండగా మహానంది పుణ్యక్షేత్రం పరిసర ప్రాంతాలలో బుధవారం వేకువజామున రెండు గంటల సమయంలో మరియు ఉదయం ఆరు గంటల సమయంలో దేవస్థానం వెనుక భాగంలో ఉన్నటువంటి గోశాల, కామేశ్వరి సత్రం పరిసరాలలో తిరుగుతుండగా గమనించిన భక్తులు కేకలు వేయడంతో, చిరుత అడవిలోకి పారిపోవడం జరిగింది. ఆలయ అధికారులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందజేయడంతో,వారు ఘటన స్థలానికి చేరుకొని, చిరుత పులి సంచరించిన ప్రదేశాన్ని మరియు పాదముద్రలను సేకరించారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు నిర్లక్ష్య ధోరణి వీడి ప్రజల ప్రాణాల కోసం స్పందించి, చిరుతలను పట్టుకొనే చర్యలు చేపట్టి, ప్రజలను చిరుతల భారీ నుండి కాపాడాలని కోరుతున్నారు.

గుర్తుతెలియని మృతదేహాలకు అంత్యక్రియలు

టీ మీడియా,జూన్ 26, పటాన్ చెర్వు : మండలం రుద్రారం గ్రామ సమీపంలో గణేష్ గడ్డ దేవాలయం వద్ద యాచకుడిగా ఉన్నటువంటి వృద్ధుడు చనిపోయి ఉండడంతో అతనికి సంబంధించిన వారు ఎవరు లేక నోరుగా లేకపోవడంతో ఎం డి ఆర్ ఫౌండేషన్ అంత్యక్రియలు నిర్వహించింది. అలాగే తోషిబా కంపెనీసమీపంలోగుర్తుతెలియని ఒకమృతదేహం లభించడం దానికి సంబంధించిన వారు ఎవరు రాకపోవడంతో అతనికి కూడాఅంతక్రియలునిర్వహించడం జరిగింది.

దేశ వ్యాప్తంగా అమలు కానున్న

నూతన చట్టాలు

- నూతన చట్టాలపై జిల్లా పోలీస్ అధికారులకు సిబ్బందికి దశల వారీగా ముగిసిన శిక్షణా తరగతులు

- జిల్లా ఎస్పీ శ్రీమతి రక్షిత కె మూర్తి

టీ మీడియా, జూన్ 26, వనపర్తి బ్యూరో : ప్రతి ఒక్క పోలీసు అధికారి కొత్త చట్టాల గురించి పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలి. వనపర్తి జిల్లా పోలీసులకు నిర్వహించిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి. వనపర్తి జిల్లా ప్రధాన కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్ నందు నూతన చట్టాల గురించి ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జులై ఒకటో తేదీ నుండి అమలులోకి రానున్న నూతన చట్టాల పట్ల ప్రతి ఒక్క పోలీసు అధికారి సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో జిల్లాలోని ప్రతి అధికారులు సిబ్బందికి ఈ శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. జులై 1వ తేది నుండి దేశవ్యాప్తంగా కొత్త చట్టాలను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,అందుకు అనుగుణంగా కొత్త చట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు. కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత భారతీయ నాగరిక్ సురక్ష సంహిత ,భారతీయ సాక్ష్యా అధినియం-2023 పూర్తి అవగాహన కలిగి ఉన్నపుడే సమర్ధవంతంగా విధులు నిర్వహించగలమని,కొత్త చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన రావాలంటే ప్రతి ఒక్కరిలో నేర్చుకోవాలనే తపన ఉన్నప్పుడే సాధ్యం అవుతుందన్నారు. కొత్త చట్టాల అమలు జరిగిన వెంటనే ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన అవసరమన్నారు. అప్పుడే బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆయా సెక్షన్ల కింద కేసులు నమోదు చేయవచ్చాన్నారు. అరెస్ట్,వాంగ్మూలం నమోదు నందు పాటించవలసిన జాగ్రత్తలు పాటిస్తూ నిందితులకు శిక్షలు ఖరారు చేయడంలో దర్యాప్తు అధికారులు వ్యవహరించవలసిన తీరు,తదితర అంశాలపై కొత్త చట్టాలలో మార్పుల గురించి వివరించారు. భారతన్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ,అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాలను రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు,విధి విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని,ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించేందుకు వీలుగా ఉంటుందన్నారు. అధికారులు,సిబ్బంది ప్రతి ఒక్కరూ కొత్త చట్టాలను నేర్చుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఈ నూతన చట్టాలపై పోలీసు అధికారులకు సిబ్బందికి శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడంలో సమన్వయాధికారిగా వ్యవహరించిన డీసీఆర్బీ డిఎస్పీ కృష్ణ కిషోర్, పోలీసు అధికారులు ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డీసిఆర్బి, డిఎస్పీ, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్‌పై స్పెషల్ ఫోకస్

- కేంద్ర మంత్రితో పురంధేశ్వరి భేటీ..

టీ మీడియా,జూన్ 26 ,ఢిల్లీ: విశాఖ స్టీల్ ప్లాంట్‌పై ఏపీ బీజేపీ స్పెషల్ ఫోకస్ పెట్టింది. అందులో భాగంగా.. ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరి సారథ్యంలోని పలువురు నేతల బృందం ఢిల్లీలోని పలు శాఖల మంత్రులను కలిశారు. కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామిని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా.. విశాఖ స్టీల్ ప్లాంట్ యాక్షన్ ప్లాన్‌పై పురంధేశ్వరి టీమ్ సుదీర్ఘంగా చర్చించింది. స్టీల్ ప్లాంట్‌ను లాభాల బాటలో పెట్టేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు.. అవసరమైన అంశాలతో కుమారస్వామికి వినతిపత్రం అందజేసింది పురంధేశ్వరి బృందం. ఇక.. ఏపీ బీజేపీ నేతల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి కుమారస్వామి.. అధికారులతో చర్చించి రెండు నెలల్లో మరోసారి భేటీ అవుదామని చెప్పారు. అటు.. కుమారస్వామిని కలిసినవారిలో కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ, ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరి, బీజేపీ ఎంపీ సీఎం రమేష్ ఉన్నారు.

మూడు రోజుల సీబీఐ కస్టడీకి ఢిల్లీ సీఎం కేజ్రీవాల్

టీ మీడియా,జూన్ 26 ,ఢిల్లీ: లిక్కర్ స్కాం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు రౌస్ అవెన్యూ కోర్టు బుధవారం సాయంత్రం కీలక ఆదేశాలు జారీ చేసింది. కేజ్రీవాల్‌ను మూడు రోజుల సీబీఐ కస్టడీకి అప్పగించింది. సీఎం అరవింద్ కేజ్రీవాల్ ను తిరిగి జూన్ 29న(శనివారం) రాత్రి 7 గంటలలోగా కోర్టు ఎదుట హాజరుపర్చాలని రౌస్ అవెన్యూ కోర్టు వెకేషన్ బెంచ్ జడ్జి అమితాబ్ రావత్ ను ఆదేశించారు. అంతకుముందు వాదనలు వినిపించిన సీబీఐ తరపు న్యాయవాది .. తమకు కేజ్రీవాల్‌ను 5 రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోరారు. అయితే మూడు రోజుల కస్టడీకి కోర్టు అనుమతి ఇచ్చింది.

వికలాంగుల విద్యా రిజర్వేషన్‌పై

టీ మీడియా,జూన్ 26 హైదరాబాద్: వికలాంగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. విద్యా సంస్థల్లో వికలాంగులకు 5% రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత విద్యా సంస్థలు, ప్రభుత్వం నుంచి సహాయం పొందుతున్న ఇతర ఉన్నత విద్యా సంస్థలు బెంచ్ మార్క్ వైకల్యం ఉన్న వ్యక్తుల కోసం ఐదు శాతం కంటే తక్కువ సీట్లను రిజర్వ్ చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. బెంచ్ మార్క్ వైకల్యం ఉన్న వ్యక్తులకు ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశానికి ఐదేళ్ల గరిష్ట వయోపరిమితి సడలింపు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది.

హైదరాబాద్ నగరవాసులకు అలర్ట్

-నీటి సరఫరాలకు అంతరాయం



టీ మీడియా,జూన్ 26 , హైదరాబాద్ : హైదరాబాద్ నగరవాసులకు అధికారులు కీలక సూచన చేశారు. హైదరాబాద్‌కు తాగు నీరు సరఫరా చేసే కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై స్కీమ్ ఫేజ్-2లోని కోదండాపూర్ పంప్ హౌజ్‌లో వాల్వ్ మరమ్మతులకు గురైనట్లు జలమండలి అధికారులు తెలిపారు. దీంతో అత్యవసరంగా నీటి సరఫరా నిలిపివేసే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులు కూడా జరుగుతున్నాయని, పనులు పూర్తయిన వెంటనే.. యథావిధిగా నీటి సరఫరా పునరుద్ధరిస్తామని వెల్లడించారు. ఈ మరమ్మతుల పనుల కారణంగా జలమండలి పరిధిలోని పలు ప్రాంతాల్లో నేడు, రేపు తాగునీటి సరఫరాలో కొన్నిచోట్ల పూర్తి అంతరాయం, మరికొన్ని చోట్ల పాక్షిక అంతరాయం ఏర్పడుతుందని ,కొన్నిప్రాంతాల్లోలో లో ప్రెజర్‌తో నీరు సరఫరా అవుతుందని తెలిపారు. మిరాలం, బాలాపూర్, మైసారం,భోలక్ పూర్, చిలకల గూడ, బార్కాస్ భోజగుట్ట, ఆళ్లబండ, మేకలమండి, తార్నాక, లాలాపేట్, బౌద్ధ నగర్, ప్రకాశ్ నగర్, పాటిగడ్డ, హస్మత్ పేట్,మారేడ్ పల్లి, కంట్రోల్ రూమ్, రైల్వేస్, , కంటోన్మెంట్, ఫిరోజ్ గూడ, గౌతమ్ నగర్, వైశాలి నగర్, బీఎన్ రెడ్డి నగర్, అల్కపురి కాలనీ, వనస్థలిపురం, ఆటోనగర్,మహీంద్రహిల్స్, మీర్ పేట్, బడంగ్ పేట్,ఏలుగుట్ట,నాచారం, బీరప్పగడ్డ,హబ్సిగూడ, రామంతాపూర్, ఉప్పల్, చిల్కా నగర్, బుద్వేల్, శాస్త్రిపురం, శంషాబాద్ ప్రాంతాల్లో నీటి సరఫరాలకు అంతరాయం ఏర్పడుతుందని ,నీటి సరఫరాలో సమస్య ఉన్న నేపథ్యంలో ఈ ప్రాంతాల్లోని వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

సీపీఎం నేత జబ్బార్ పరామర్శ

టీ మీడియా, జూన్ 26, వనపర్తి బ్యూరో : సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ మాతృమూర్తి మాజీ సర్పంచ్ అనసూయమ్మ అకాల మరణం తెలుసుకొని మర్రికుంట లోని వారి ఇంటికి వెళ్లి కుటుంబంను కలసి తల్లి చనిపోవడం బాధకరము. తల్లికి రుణం తీర్చుకునే అవకాశం అందరికి రాదు. 10 ఏళ్లుగా గుండె ఊపిరితిత్తుల సమస్యతో బాధ పాడుతు 86 సంవత్సరాలు జీవించడం మీరు అమ్మకు చేసిన సేవ గొప్పది. అమ్మ జ్ఞాపకాలతో ధైర్యంగా ఉండాలన్నారు. వారితో పాటు ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు ఉన్నారు.

వికలాంగుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి

ఎ అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్

టీ మీడియా, జూన్ 26, వనపర్తి బ్యూరో : వికలాంగుల సమస్యలపై స్పందించి, వారి సంక్షేమ సంఘానికి మద్దతు తెలిపిన అఖిలపక్ష ఐక్యవేదిక. జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం గత కొంతకాలంగా వారి సమస్యలపై పోరాడుతూ ఈరోజు ఏ.కో పార్క్ దగ్గర అఖిలపక్ష ఐక్యవేదికతో సమావేశమై వారి డిమాండ్ల సాధనకు కృషి చేయాలని కోరడంతో వెంటనే ఒప్పుకుని వారి డిమాండ్లు సాధించే వరకు వారి వెంటే ఉంటామని అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు సభ్యులందరూ ఏక కంఠంతో ఒప్పుకున్నారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు వికలాంగులకు ఇస్తామని చెప్పిన హామీలన్నీ నెరవేర్చాలని, వారికి ఇస్తానన్న 6000 పింఛన్, మూడు చక్రాల బండి, డబల్ బెడ్ రూమ్ ఇళ్లు, ప్రభుత్వ ఉద్యోగాలు వెంటనే ఇచ్చి తమ హామీలు నెరవేర్చాలని , ప్రభుత్వ పరంగా వారికి తోడ్పాటు అందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల వనపర్తి నుండి హైదరాబాదు వరకు పోరాటం చేస్తామని, త్వరలో సంబంధిత మంత్రిని మరియు ఉప ముఖ్యమంత్రి , ముఖ్యమంత్రిని కూడా కలిసి వారి డిమాండ్లు నెరవేరే విధంగా తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వారి సభ్యులతో పాటు ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, టిడిపి నాయకులు కొత్త గొల్ల శంకర్ , విజయ్ రామ్ లి, సుశీల, మహేశ్వరి, శాంతమ్మ ,అన్నపూర్ణ, శేఖర్ నాయకులు శివకుమార్, చందు, బొడ్డుపల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

మత్తుతో యువత జీవితాలు చిత్తు

ఎయువత మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ఎ జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

టీ మీడియా, జూన్ 26, వనపర్తి బ్యూరో : యువత మాధకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్ వైపు బాటలు వేసుకోవాలని ఎస్పీ రక్షిత కె మూర్తి, పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని వనపర్తి పట్టణం లోని స్థానిక బాయ్స్ జూనియర్ కళాశాల నండి పాలిటెక్నిక్ కళాశాల వరకు మాదకద్రవ్యాలు నిరోధం(సే నో టు డ్రగ్స్) అనే అంశంపై విద్యార్థులతో నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి, మాట్లాడుతూ అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి పెద్దఎత్తున విద్యార్థులకు యువతకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు వైపు నడుచుకోవాలని తెలిపారు.

సమాజంలో ప్రభుత్వం నిషేధించిన కొన్ని రకాల మాదక ద్రవ్యాలు సమూలంగా నిర్మూలించటలో యువత పోలీసు వారికి సహకరించుటలో కీలక పాత్ర పోషించాలని కోరారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడడం వలన క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విషయం గమనించాలని పేర్కొన్నారు. తద్వారా కుటుంబ సభ్యుల సత్సంబంధాలుకు దూరమవుతారని అన్నారు. చెడు అలవాట్లకు బానిసై, యువత చెడిపోవద్దని ఆయన సూచించారు. నిషేధిత మాదక ద్రవ్యాలు యొక్క సమాచారాని తెలియజేసి వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు డ్రగ్స్, గంజాయి, కో కెన్ లాంటి మత్తు పదార్థాలు విక్రయించిన వారికి కఠిన శిక్షలు తప్పవు అని హెచ్చరించారు. పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. జిల్లా మాట్లాడుతూ చదువుకున్న వయసులో యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా క్రమశిక్షణతో మంచి ఆశయాలతో భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలన్నారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి, మత్తు పదార్థాలు మనుషులు ఆరోగ్యాలను చేస్తున్నా యని ఎంతోమంది జీవితాలు అభ్యంతరంగా ముగిసిపోతున్నా రని పూర్తిగా అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెడు విన్యాసాలకు బానిసైతే వారి కుటుంబాలు చిన్న భిన్నం కాక తప్పదని అని అన్నారు. ఈ అవగాహన ర్యాలీల్లో వనపర్తి జిల్లాలోని అధికారులు అడిషనల్ ఎస్పీ శ్రీ రామదాసు తేజావత్ , వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, వనపర్తి వర్టికల్ ఇన్చార్జి డిఎస్పి కృష్ణ కిషోర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ముని, వనపర్తి సిఐ కొత్తకోట సీఐ, ఎస్సైలు పోలీస్ సిబ్బంది విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

చెట్లను కాపాడండి చెట్లను రక్షించండి

ఎపట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చురాము కృష్ణసాగర్ కి శాలువాతో సన్మానం

టీ మీడియా, జూన్ 26, వనపర్తి బ్యూరో : వనపర్తి స్నేక్ సొసైటీ అధ్యక్షుడు కృష్ణ సాగర్ తేదీ 22వ తేదీ జోగులాంబ అల్లంపూర్ కెళ్ళి చెట్లను కాపాడండి చెట్లను రక్షించండి ఈ కార్యక్రమానికి వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము కృష్ణసాగర్ కి శాలువా తో సన్మానం చేయడం జరిగింది. వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము మాట్లాడుతూ తేదీ 22వ తేదీనాడు నుండి కార్యక్రమం మొదలు పెట్టినారు. గద్వాల జోగులాంబ జిల్లా అల్లంపూర్ నుండి వనపర్తి మీదుగా హైదరాబాదు వరకు పాదయాత్రగా చెట్లు నాటడం కార్యక్రమం చేపట్టినారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని కార్యక్రమం పైన కృష్ణ సాగర్ బుధవారం ఉదయం ఎకో పార్కు మొదలుకొని ఉదయం ఏడు గంటలకు చెట్లను నాటుకుంటటు మర్రికుంట ఆంజనేయ స్వామి టెంపుల్, వనపర్తి పోలీస్ స్టేషన్ లో ఎస్సై జలంధర్ రెడ్డి సమక్షంలో మొక్కలను నాటుకోవడం జరిగింది. చత్రపతి శివాజీ దగ్గరలో వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు వారికి స్వాగతం పలికి వారికి శాలువా కప్పి మీరు చేసే కార్యక్రమం చాలా మంచిదని చెప్పి వారికి ఏక పార్కు నుండి వారి పాదయాత్రలో పాల్గొని వనపర్తి బిజెపి పార్టీ కార్యాలయంలో ఆవరణలో రెండు మొక్కలను నాటడం జరిగింది. ముత్తు గురుస్వామి చేతుల మీదుగా స్నేక్ సొసైటీ కృష్ణ సాగర్ అధ్యక్షుడుఈ పాదయాత్ర అల్లంపూర్ టు వనపర్తి వనపర్తి టు హైదరాబాద్ప్రశాంతంగా జరగాలని మనసారా భగవంతుని కోరుకుంటూ వారిని అయ్యప్ప గుడి నుండి సాధనంపాడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోనూరు యాదగిరి , వనపర్తి జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు ప్రవీణ్ , బిజెపి వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి విజయ్ సాగర్ , సోషల్ మీడియా కన్వీనర్ విజయ్ కుమార్ పాల్గొనడం జరిగింది.

ఈవీడీఎం కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రంగనాథ్

టీ మీడియా, జూన్ 26, హైదరాబాద్ : జీహెచ్ఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కమిషనర్‌గా సీనియర్ ఐపీఎస్ ఏవీ రంగనాథ్ (బుధవారం) బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది నూతన కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని బొకేలతో అభినందించారుఇదిలా ఉంటే, ఈ విభాగం బంజారాహిల్స్‌లో అసర్ట్ ప్రొటెక్షన్ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ పేరుతో కమాండ్ కంట్రోల్ సెంటర్‌గా పనిచేస్తుంది. రంగనాథ్ నేతృత్వంలో ఇద్దరు ఐపీఎస్ స్థాయి అధికారులు, నలుగురు డీఎస్పీలను పోలీసు శాఖ నుంచి డిప్యూటేషన్‌పై తీసుకోనున్నారు. విపత్తు నిర్వహణ, ఆస్తుల రక్షణలో ఈ విభాగం కీలకం కానుంది. గతంలో వివిధ శాఖలను సమర్ధవంతంగా నిర్వహించిన రంగనాథ్ ఈవీడీఎం కమిషనర్ గా మరిన్ని విజయాలు సాధించాలని పలువురు ఉద్యోగులు ఆకాంక్షించారు.

మత్తు పదార్థాల నిర్మూలన కై ర్యాలీ.

-ఎస్ఐ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ

టీ మీడియా,జూన్ 26,ఓదెల: పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో, మత్తు పదార్థాల నిర్మూలనకై, అవగాహన కొరకు, మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులచే, ర్యాలీ నిర్వహించారు, మత్తు పదార్థాల వాడకం, సమాజానికి, గుదిమండగా మారగా, మత్తు పదార్థాలు సేవించిన వ్యక్తులు, వారి యొక్క కుటుంబాల పరిస్థితి, చిన్న బిన్నమవుతున్నది తెలిపారు,గంజాయి వాడకంతో, యువత చెడు దారి పడుతుందని, వారి యొక్క ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారా అన్నారు, యువత, మత్తు పదార్థాలపై,అవగాహనకు వచ్చి వారి భవిష్యత్ కార్యాచరణ కొనసాగించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో, పోత్కపల్లి ఎస్ఐ, అశోక్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, జావీద్, మరియు పోలీస్ సిబ్బంది, శ్రీనాథ్, రామకృష్ణ, రాజు, అశోక్, రాజేందర్, గ్రామ ప్రజలు యువత పాల్గున్నారు.

వైసీపీ ఆఫీసుల కూల్చివేతపై విచారణ

-ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు..

టీ మీడియా,జూన్ 26 ,విజయవాడ: ఏపీలో వైసీపీ ఆఫీస్‌ల కూల్చివేత నోటీస్‌పై హైకోర్టు స్టేటస్ కో విధించింది. ఎలాంటి కూల్చివేతలు జరపొద్దని కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే నిబంధనలు ఉల్లంఘించి కట్టారని మంగళగరి సెంట్రల్ ఆఫీస్?ను సీఆర్డీఏ అధికారులు కూల్చివేశారు. ఏపీలో అధికార, విపక్షాల మధ్య పార్టీ ఆఫీసుల వివాదం తీవ్ర దుమారం రేపుతోంది. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆదేశాలతో సీఆర్డీయే అధికారులు అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపారు. అందులో భాగంగా వైఎస్ఆర్సీపీ కార్యాలయాలపై ఫోకస్ పెట్టారు. గత రెండు రోజుల క్రితం మంగళగిరిలో నిర్మాణంలో ఉన్న వైసీపీ కేంద్రకార్యాలయాన్ని యుద్ధప్రాతిపదికన సీఆర్డీఏ అధికారులు కూల్చేశారు. అలాగే రాష్ట్రంలోని పలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన జిల్లా కార్యాలయాలకు నోటీసులు పంపించింది. అక్రమంగా నిర్మించిన వాటిపై చర్యలు తీసుకుంటామని, వివరణ ఇవ్వాలని కోరింది. దీనిపై వైసీపీ నేతలు కోర్టును ఆశ్రయించారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం అమలుచేసిన జీవో ప్రకారం పార్టీ కార్యాలయాలను నిర్మించామని తమ పిటిషన్లో పేర్కొన్నారు. అయితే సీఆర్డీఏ అధికారులు రాష్ట్రంలో మొత్తం 10 వైసీపీ ఆఫీస్‌లకు నోటీసులు ఇచ్చి కూల్చివేస్తామని చెబుతున్నాట్లు తమ పిటిషన్?లో పేర్కొన్నారు. అంతే కాకుండా ప్రభుత్వ భూములు, నిబంధనల ఉల్లంఘన అంటూ ఒక్కోచోట ఒక్కో కారణం చెబుతూ ప్రభుత్వం ప్రతీకారచర్యలకు పాల్పడుతోందంటూ రిట్ పిటిషన్ వేశారు. వైఎస్ఆర్సీపీ నేత లేళ్ల అప్పి రెడ్డి వేసిన పిటిషన్ ఈరోజు విచారణ చేపట్టింది ఏపీ హైకోర్టు. మధ్యాహ్నం విచారణ తరువాత తర్వాత స్టేటస్ కో జారీ చేసింది. రేపు ఇదే కేసును విచారిస్తామని ప్రభుత్వం తరఫున కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. అంత వరకు వైసీపీ కార్యాలయాలను కూల్చివేయొద్దంటూ సూచించింది

స్పీకర్‌గా ఓం బిర్ల

మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్ట్.

టీ మీడియా,జూన్ 26 ,మాచర్ల :మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. ముందస్తు బెయిల్ పిటీషన్లను హైకోర్టు కొట్టివేయడంతో పోలీసులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం నరసరావుపేట ఎస్పీ ఆఫీసుకు పోలీసులు పిన్నెల్లిని తరలించారు. పిన్నెల్లిపై ఈవీఎం ధ్వంస కేసు, ఎన్నికల సమయంలో అల్లర్లు, తదితర కేసులు ఉన్నాయి. పాల్వాయి గేటు దగ్గర ఈవీఎం ధ్వంసంతో సహా పలు కేసుల్లో గతంలో ముందస్తు బెయిల్ పొడిగిస్తూ ఇచ్చిన తీర్పును డిస్మిస్ చేసింది. దీంతో పిన్నెల్లిని అరెస్ట్ చేశారు పోలీసులు.మే 13న జరిగిన ఎన్నికల్లో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్వాయి గేటు దగ్గర ఈవీఎంను ధ్వంసం చేశారు. అనంతరం సోషల్ మీడియాలో వీడియోలు చక్కర్లు కొట్టాయి.. వీడియోల ఆధారంగా ఈసీ, పోలీసులు కేసులు నమోదు చేశారు. దీంతో ఎన్నికల వేళ, ఎన్నికల తర్వాత అల్లర్లలోనూ పిన్నెల్లిపై కేసులు నమోదయ్యాయి.. కేసులు నమోదు చేసినప్పటి నుంచి నర్సరావుపేటలో మాజీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ ఇంట్లోనే పిన్నెల్లి ఉంటున్నారు. మధ్యంతర బెయిల్ టైమ్‌లో రోజూ ఎస్పీ కార్యాలయంలో పిన్నెల్లి సంతకం పెడుతూ వస్తున్నారు. కాగా.. పిన్నెల్లితో పాటు ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డిపై కూడా పలు కేసులు నమోదయ్యాయి.

ఖరీదైన బైకులపై దేవాలయ సందర్శన.

-పోలీసుల చెకింగ్‌లో దొంగ దొరికిపోయాడు

టీ మీడియా,జూన్ 26,సిద్దిపేట :ఖరీదైన బైక్ లే అతని టార్గెట్. అతను దొంగలించే బైక్ కాస్ట్ మినిమం లక్ష రూపాయలు ఉండాల్సిందే. లక్ష రూపాయల కంటే తక్కువ బైక్స్?ను అతను టచ్ కూడా చేయడు. అలా దొంగతనం చేసిన బైక్స్?పై దర్జాగా డ్రైవ్ చేస్తూ రాష్ట్రం మొత్తం తిరగడం అతని హాబీ. మన రాష్ట్రమే కాదు పక్క రాష్ట్రం అయిన తమిళనాడు వెళ్లి అక్కడ ఉన్న ఆలయాలను దర్శించుకొని వచ్చాడు. కానీ అన్ని టైంలు ఓకేలాగా ఉండదు కదా. అందుకే ప్రస్తుతం పోలీస్?లకు దొరికిపోయాడు. ఈ ఖరీదైన దొంగను అరెస్టు చేసి రూ.40 లక్షల విలువ చేసే 19 బైక్?లను స్వాధీనం చేసుకున్నారు సిద్దిపేట పోలీసులు. కుమ్మరి సాయికుమార్ వయస్సు 26 ఏళ్లు. నిజామాబాద్ జిల్లా మక్లూర్ గ్రామానికి చెందిన సాయి కుమార్ గత కొద్దిరోజులుగా ఇలాంటి ఖరీదైన బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఇటీవల సిద్దిపేట వన్ టౌన్ పరిధిలోని గణేష్ నగర్?కి చెందిన ఓ వ్యక్తి తన బైక్ పోయిందని పోలీస్ స్టేషన్?లో ఫిర్యాదు చేసాడు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు పోలీసులు. గత కొద్దిరోజులుగా బైక్స్ మిస్సింగ్ ఎక్కువ కావడంతో ప్రత్యేక టీమ్స్?ను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు పోలీసులు. దీంతో పాత బస్టాండ్ చౌరస్తా సమీపంలో అనుమానాస్పద పరిస్థితులలో కనిపించిన సాయిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఈక్రమంలోనే ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న విషయం వెలుగులోకి వచ్చింది. గతంలో కూడా పలు కేసులు ఉన్నాయని తెలిపారు పోలీసులు. నిందితుడు సాయిపై 2020లో నిజామాబాదు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 8 దొంగతనం కేసులలో పోలీసులు అరెస్ట్ చేసి జైలుకి పంపారు. జైలు నుండి వచ్చిన తరువాత తన ప్రవృత్తి?ని కొనసాగిస్తూ సుల్తాన్ బజార్, పెట్ బషీర్ బాగ్, దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడి చెంచల్గూడ, నిజామాబాదు, చెర్లపల్లి జైలులలో శిక్ష అనుభవించాడు. 2022 సంలో జైలు నుండి విడుదల అయిన తరువాత మళ్లీ వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలు చేస్తూ పట్టుబడ్డాడు. దొంగతనాలు చేసిన బైక్?లను తన ఇంటి వద్ద దాచిపెడుతూన్నాడు. గణేష్ నగర్?లో దొంగలించిన బైక్?ను అమ్మడానికి సిద్దిపేట మీదుగా వెళ్తుండగా నిందింతుడిని పోలీసులు పట్టుకున్నారు. నిందితుడు సాయిని అరెస్ట్ చేసి అతని నుండి చోరీకి గురైన (19) ద్విచక్ర వాహనాలు, 45 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. 2022 జూలై నుంచి జూన్ 2024 మధ్య కాలంలో బైకు దొంగతనాల వివరాలు ఇలా ఉన్నాయి.

జిల్లా వారీగా దొంగతనాలు..

హైదరాబాద్ సిటీ పరిధిలో 4 మోటర్ సైకిల్లు,కరీంనగర్ జిల్లా పరిధిలో 3 మోటార్ సైకిల్,నిజామాబాద్ జిల్లా పరిధిలో 6 మోటార్ సైకిళ్ళు,జగిత్యాల జిల్లా పరిధిలో 1 మోటార్ సైకిల్,మెదక్ జిల్లాలో 1 మోటార్ సైకిల్,నిర్మల్ జిల్లా పరిధిలో 1 మోటార్ సైకిల్,సిరిసిల్ల జిల్లా పరిధిలో 1 మోటార్ సైకిల్,సూర్యాపేట జిల్లా పరిధిలో 1 మోటార్ సైకిల్,సిద్దిపేట పట్టణంలో 1 మోటార్ సైకిల్.

ఈ కంపెనీల బండ్లు.. పల్సర్ మోటార్ సైకిల్ -4రాయల్ ఎన్ఫీల్డ్ -3యమ కెటిఎమ్ 9హోండా యాక్టివా -1హీరో హోండా -2మొత్తం 19 మోటార్ సైకిళ్ళు దొంగలించుకొని పోయినాడు.

ఫలించిన జూనియర్ డాక్టర్లు పోరాటం

-సమ్మె విరమణ

టీ మీడియా,జూన్ 26,హైదరాబాద్ : తెలంగాణలోని జూనియర్ డాక్టర్లు చేసిన పోరాటానికి ప్రభుత్వం కదిలివచ్చింది. ఎన్ఎంసీ గైడ్‌లైన్స్ ప్రకారం హాస్టల్ వసతి, పని ప్రదేశాల్లో భద్రత పెంచాలనే మొత్తం 8 ప్రధాన డిమాండ్లతో జూనియర్ డాక్టర్లు రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ డాక్టర్లు సోమవారం ఉదయం నుంచి సమ్మెకు దిగారు. ఈ క్రమంలో ఇప్పటికే ఓపీ సేవలు, తాత్కాలిక ఓపీ సేవలను కూడా నిలిపివేశారు. కాగా, జూడాల సమస్యల పరిష్కారానికి సోమవారం మధ్యాహ్నం ప్రభుత్వం నుంచి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల జూడాలతో చర్చలు జరిపారు. ఈ క్రమంలోనే బుధవారం ఉదయం మరోసారి చర్చలు జరిపిన ప్రభుత్వం గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల్లో జూనియర్ డాక్టర్లకు వసతి భవనాలు, కాకతీయ వర్సిటీలో రోడ్ల మరమ్మత్తులకు నిధులు రెండు రోజుల్లో విడుదల చేస్తామని హామీ ఇవ్వడంతో జూడాలు తమ సమ్మెను తాత్కలికంగా విరమిస్తున్నట్లు ప్రకటించారు. ఇందులో భాగంగా ప్రభుత్వం జూనియర్ డాక్టర్లకు ఇచ్చిన హామీ మేరకు ఉస్మానియా, గాంధీలో వసతి గృహాల నిర్మాణానికి, కాకతీయ మెడికల్ కాలేజీలో రోడ్ల పునరుద్ధరణకు నిధులు విడుదల చేస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. కాగా మరో ఆరు డిమాండ్లు పరిష్కరించే విషయంపై కూడా చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తుంది.

చిరుత పులిని పట్టుకోవాలని రాస్తారోకో

టీ మీడియా, జూన్ 26, మహానంది:

చిరుత పులి దాడిలో మహిళ మృతి చెందిన సంఘటన తెలిసిందే. బుధవారం మహానంది సిరివెళ్ల మండలాల పరిధిలోని నల్లమల అడవి ప్రాంతంలో ఉన్న పచ్చర్ల గ్రామం యందు నివసించే గ్రామస్తులు, నంద్యాల- గిద్దలూరు జాతీయ రహదారిపై రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. అడవిలోకి వెళ్లనిదే తమకు జీవనాధారం లేదని, వెంటనే మానవుల రక్తం మరిగిన చిరుతను బంధించాలని కోరుతున్నారు. ఈ చిరుత పులి దాడులతో అక్కడ నివసించే ప్రజలు తమ ఇళ్లను ఖాళీ చేసి వెళ్ళిపోతున్నారని వాపోతున్నారు. అధికారులు స్పందించి, చిరుత పులిని బంధించి సుదూర అడవి ప్రాంతంలోకి వదిలిపెట్టాలని కోరుతున్నారు. చిరుత కదలికలతో స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందజేశారు. విషయం తెలుసుకున్న చలమా రేంజ్ ఆఫీసర్ ఈశ్వరయ్య, డిఆర్ఓ రాజు, అటవీశాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని, చిరుత సంచారానికి సంబంధించి వివరాలు సేకరించారు. పులి సంచారం నేపథ్యంలో స్థానికులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఒంటరిగా అడవి ప్రాంతంలోకి వెళ్లొద్దని సూచించారు. చిరుత అడుగు జాడల ఆధారంగా అది ఎటువైపునకు వెళ్లిందనే దానిపై ఆరా తీస్తున్నారు.

మహిళలకు వెంటనే న్యాయం చేయాలి

టీ మీడియా, జూన్26, గోదావరి ఖని ప్రతినిధి: మహిళలకు వెంటనే న్యాయం చేయాలని మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాదులోని సెక్రటేరియట్, అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోమారపు లావణ్య తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిల్పారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి తెలంగాణ రాష్ట్రంలో మహిళలు, చిన్నారులపై అత్యాచారాలు ,దాడులు, అఘాయిత్యాలు పెరిగిపోయాయని ఆరోపించారు. పోలీసుల వ్యవస్థ పూర్తిగా విఫలమైందని తెలిపారు. ఇప్పటికైనా అన్యాయం జరిగిన మహిళలకు, చిన్నారులకు వారి కుటుంబాలకు సరైన న్యాయం జరిపించాలని వారు కోరారు. వీరిపై అఘాయిత్యాలకు పాల్పడిన నేరస్తులకి కఠినంగా శిక్షించాలని, సరైన రక్షణ షీ టీమ్స్ ఇంకా పెంచాలని, ఎమర్జెన్సీ వ్యవస్థని ఏర్పాటు చేయాలని, మహిళా చట్టాలు కఠినంగా అమలు పరచాలని, మహిళా కమిషనర్ను వెంటనే నియమించాలని, హోమ్ మినిస్టర్ శాఖను కూడా వెంటనే ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా వ్యతిరేకి అని ప్రజా పాలనలో విఫలమైందని ఆరోపించారు. మహిళలకు వెంటనే న్యాయం చేయాలని మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి డిమాండ్ చేశారు.

నీట్ పై నిర్లక్ష్యం

దిష్టిబొమ్మ దగ్ధం

టీ మీడియా,జూన్ 26,గోదావరిఖని : నీట్ ప్రవేశ పరీక్షల్లో జరిగిన అవకతవకల పైన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నిర్లక్ష్యాన్ని విడి బాధ్యుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్టీఏ సంస్థను వెంటనే రద్దు చేయాలని విద్యార్థి యువజన సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖని చౌరస్తాలో బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగిందని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్షులు సాగర్,ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి దుర్గ తెలిపారు. దేశ వ్యాప్తంగా కూడా ఎంతో మంది విద్యార్థులు వైద్య వృత్తి ద్వారా సమాజంలో సేవ చేయాలనే గొప్ప సంకల్పంతో రాత్రి పగలు తేడా లేకుండా ఎంతో కష్టపడి వేల రూపాయలు ఖర్చుపెట్టి లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకొని నీట్ ఎగ్జామ్ పరీక్ష రాయగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సంస్థ నిర్లక్ష్యం కారణంగా లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ఈరోజు ప్రశ్నార్థకంగా మారిందని వారు మండిపడ్డారు. వెంటనే ప్రధానమంత్రి స్పందించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకొని నీట్ ఎగ్జామ్ లను తిరిగి రాష్ట్రాలకు అప్పగించి భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రధానమంత్రి ఇల్లు ముట్టడికి కూడా వెనకాడబోమని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కృష్ణ,శివ, శంకర్,సూర్య,ఎన్ ఎస్ యు ఐ నాయకులు వినోద్, రఘు,శ్రవణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

మహానంది అటవీ పరిసర ప్రాంతాలలో అప్రమత్తంగా ఉండండి..

-మూడు రోజులపాటు సమీప గ్రామాలలో దండోరా వేయించండి...

-కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు..

టీ మీడియా, జూన్ 26, నంద్యాల:

మహానంది అటవీ పరిసర ప్రాంతాలలో చిరుతపులి సంచారంతో ప్రజలు ప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాల్లో చిరుత పులి సంచారం – జాగ్రత్తలపై జాయింట్ కలెక్టర్ టి. రాహు కుమార్ రెడ్డితో కలిసి అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్ మీనా, నంద్యాల డిఎఫ్ఓ శివ శంకర్ రెడ్డి లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ నంద్యాల జిల్లా సరిహద్దులోని నల్లమల అటవీ పరిసరాల్లో ఉన్న గ్రామాల సమీపాల్లో చిరుత పులి సంచరిస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్న సందర్భంలో మహానంది, సిరివెళ్ల, రుద్రవరం మండలాల్లోని అన్ని గ్రామాలలో మూడు రోజులపాటు దండోరా వేయించి ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత మండల తాసిల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అటవీ పరిసర ప్రాంతాలలోనికి ప్రజలు ఎవరిని అనుమతించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఫారెస్ట్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇటీవల కాలంలోనే చిరుతపులి దాడికి నలుగురు వ్యక్తులు గాయపడినట్లు వెల్లడైన నేపథ్యంలో అటవీ చెక్ పోస్ట్ ల వద్ద విధుల్లో ఉన్న ఉద్యోగులు నిత్యం అప్రమత్తంగా ఉంటూ పులుల సంచారం పై ప్రత్యేక నిఘా ఉంచాలని కలెక్టర్ సూచించారు. పచ్చర్ల సమీపంలో చిరుతపులిని పట్టుకునేందుకు సీసీ కెమెరాలతో పాటు బోన్ కూడా ఏర్పాటు చేశామని అటవీ శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు.

వాళ్లు కన్నేస్తే అంతే..

-అనుమానాస్పదంగా తిరుగుతూ అరెస్ట్ అయిన ముఠా..

టీ మీడియా,జూన్ 26నారాయణపేట:మద్యం, జల్సాలకు అలవాటు పడి వరుస చోరీలకు పాల్పడుతున్న ముఠాను నారాయణపేట జిల్లా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి బంగారు, వెండి ఆభరణాలతో పాటు నగదు, వివిధ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. నారాయణపేట జిల్లాలో కాదేది చోరీలకు అనర్హం అన్నట్లు దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యుల ముఠా పోలీసులకు చిక్కింది. ఈ ముగ్గురు దొంగలు మద్యం, జల్సాల కోసం అది ఇది అని చూడకుండా దేన్నైన దొంగిలిస్తారు. అలా దొంగిలించిన వస్తువులను అమ్మగా వచ్చిన సొమ్ముతో మద్యం, జల్సాల కోసం ఖర్చు చేస్తారు. ముగ్గురు కలిసి చోరీలకు పాల్పడిన తర్వాత వచ్చిన సొమ్ములో సమాన భాగంలో పంచుకుని ఎంజాయ్ చేస్తారు. నారాయణపేట జిల్లా గండీడ్ మండలం చిన్న వార్వల్ గ్రామానికి చెందిన గడ్డమీది రామకృష్ణ, నంచర్ల శ్రీను, సాలనగర్?కు చెందిన గజ్జి రమేశ్?లు ముఠాగా ఏర్పడ్డారు. గత కొంత కాలంగా డబ్బుల కోసం వరుస దొంగతనాలకు పాల్పడుతున్నారు. అయితే అనుకోకుండా పోలీసుల చిక్కి కటకటాల పాలయ్యారు.

నాకాబందీలో అనుమానస్పద కదలిక..

కోస్గి పట్టణంలో రెండు రోజుల క్రితం సాయంత్రం వేళ శివాజీ చౌరస్తాలో పోలీసులు నాకాబందీ నిర్వహిస్తున్నారు. అయితే రామకృష్ణ, శ్రీను, రమేశ్?లు అనుమానస్పదంగా కనిపించారు. ఆ వెంటనే పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. ఇంతలో అలెర్ట్ అయిన ఎస్ఐ నరేశ్, సిబ్బంది వాళ్ళని వెంబడించి పట్టుకున్నారు. అనంతరం వారిని విచారించగా వరుస చోరీల గుట్టు విప్పారు. మద్యం, జల్సాలకు అలవాటుపడి డబ్బుల కోసం దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఒప్పేసుకున్నారు. మద్దూరు, కోస్గి మండలాల్లోని గ్రామాల్లో చేసిన చోరీల గురించి విచారణలో అంగీకరించారు. ముగ్గురు దొంగల నుంచి 4.7కిలోల వెండి అభరణాలు, 44గ్రాముల బంగారు అభరణాలు, రూ.1,50,500 నగదు, నాలుగు బోర్ మోటార్లు, సీలింగ్ ఫ్యాన్స్, 9 మేకలు, ల్యాప్ టాప్, టీవీ మరికొన్ని వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముగ్గురు దొంగలు చిక్కడంతో మొత్తం 9 చోరీ కేసులకు పరిష్కారం లభించిందని జిల్లా ఎస్పీ యోగేశ్ గౌతం తెలిపారు.

బోనాలు ఘనంగా చెద్దాం..

-మంత్రి కొండా సురేఖ సమీక్ష

టీ మీడియా,జూన్ 26 ,హైదరాబాద్ :హైదరాబాద్ నగరంలో బోనాల పండుగ సందడి ప్రారంభం కానుంది. జూలై 7 నుంచి ఆషాడ బోనాలు ప్రారంభం కానుండగా.. ఈ మేరకు పలు ఆలయాల్లో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా, ఈసారి బోనాల పండుగ ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు మంజూరు చేసింది. కాగా, ఆషాఢ మాస బోనాల ఏర్పాట్లను దేవాదాయ ధర్మాదాయశాఖ శాఖ మంత్రి కొండా సురేఖ సమీక్షించారు. బేగంపేటలోని హరిత ప్లాజాలో ఏర్పాటు చేసిన సమావేశంలో కొండా సురేఖ మాట్లాడుతూ%%%. జులై 7 నుంచి 29వ తేదీ వరకు బోనాల పండుగను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. బోనాల పండుగ ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. భక్తుల రాకను దృష్టిలో ఉంచుకుని తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది కూడా లేజర్ షోలు నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంత్ రావు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.

బోనాల షెడ్యూల్ ఇదే....

నగరంలో బోనాల పండుగ సందడి ప్రారంభం కానుంది. జూలై 7 నుంచి ఆషాడ బోనాలు ప్రారంభం కానుండగా.. ఈ మేరకు పలు ఆలయాల్లో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా, ఈసారి బోనాల పండుగ ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు మంజూరు చేసింది. కాగా, ఆషాఢ మాస బోనాల ఏర్పాట్లను దేవాదాయ ధర్మాదాయశాఖ శాఖ మంత్రి కొండా సురేఖ సమీక్షించారు. బేగంపేటలోని హరిత ప్లాజాలో ఏర్పాటు చేసిన సమావేశంలో కొండా సురేఖ మాట్లాడుతూ. జులై 7 నుంచి 29వ తేదీ వరకు బోనాల పండుగను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. బోనాల పండుగ ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. భక్తుల రాకను దృష్టిలో ఉంచుకుని తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది కూడా లేజర్ షోలు నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంత్ రావు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.

ఆషాఢంలో వచ్చే మొదటి ఆదివారం(జూలై 7)వ తేదీన హైదరాబాద్ నగరంలో బోనాల పండగ ప్రారంభమవుతుంది. మొదటగా గోల్కొండ శ్రీ ఎల్లమ్మ ఆలయంలో తొలిపూజ నిర్వహిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఆ తర్వాత సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి, లాల్ దర్వాజ మహంకాళి ఆలయంలో నెలరోజుల పాటూ ప్రతి గురువారం, ఆదివారం ప్రత్యేక పూజలు జరుగుతాయి. తిరిగి గోల్కొండ కోటలోనే చివరి రోజు పూజ నిర్వహిస్తారు. ఈ క్రతువుతో భాగ్యనగర బోనాల ఉత్సవాలు ముగుస్తాయి.

ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా

-మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి భాధ్యత లు స్వీకరణ

టీ మీడియా,జూన్ 26,ఢిల్లీ :మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..తెలంగాణ హక్కుల కోసం కృషి చేస్తానన్నారు. విభజన అంశాల పరిష్కారం, కృష్ణానదిలో సమాన వాటా, రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా చెప్పారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధుల సాధన కోసం పని చేస్తానని చెప్పారు. మరోవైపు స్పోర్ట్స్ అడ్వైజర్ గా రాష్ట్రంలో క్రీడా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని, తెలంగాణను స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తానన్నారు. 2036లో ఒలింపిక్స్ క్రీడలను నిర్వహించే అవకాశం భారత దేశానికి వస్తే.. హైదరాబాద్ లోనూ కొన్ని ఈవెంట్ నిర్వహించేలా చూస్తానన్నారు. జితేందర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి తెలంగాణ కాంగ్రెస్ కు చెందిన పలువురు నేతలు హాజరయ్యారు.

మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం

రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్

టీ మీడియా, జూన్ 26, గోదావరిఖని ప్రతినిధి: మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యత యుతంగా పాటుపడాలని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ సందర్భంగా బుధవారం గోదావరిఖని నగరపాలక టీ జంక్షన్ పరిధిలో అవగాహన ర్యాలీ చేపట్టారు. విద్యార్థులు, యువత డ్రగ్స్ జోలికి వెళ్లొద్దని, భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని అన్నారు. చదువుపై మాత్రమే ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, రామగుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం సిఐ అజయ్ బాబు, గోదావరిఖని టూ టౌన్ సీఐ లింగమూర్తి, రామగుండం ట్రాఫిక్ సీఐ రాజేంద్ర ప్రసాద్, గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐలు శ్రీనివాస్, వెంకటేష్, సుగుణాకర్, సతీష్, వెంకట్ లు పాల్గొన్నారు.

జిల్లా కలక్టర్ పర్యటన

-మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం

టీ మీడియా,జూన్26, గోదావరిఖని ప్రతినిధి:పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం పర్యటనలో భాగంగా నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ , అమృత్ , టి యు ఎఫ్ ఐ డి సి , 14, 15 వ ఆర్థిక సంఘం, ఎస్ సి సబ్ ప్లాన్ తదితర నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి , భూ ఆక్రమణలపై తీసుకు%శీ%టున్న చర్యలు, నగర పాలక సంస్థ ఆదాయ , వ్యయ వివరాలు , నగర పాలక సంస్థ సిబ్బంది సంఖ్య , ఖాళీలు , మెప్మా ద్వారా చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాల అమలు తీరు గురించి సమీక్షించారు. ఈ సంధర్భంగా రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ మర్యాద పూర్వకంగా కలెక్టర్ ను కలిసి మొక్క బహుకరించి శాలువా కప్పి సత్కరించారు. కొంత కాలంగా పట్టణ ప్రగతి నిధులు విడుదల కాకపోవడంతో బిల్లులు, పలు అభివృద్ధి పనులు పెండింగ్ లో పడ్డాయని కలెక్టర్ దృష్టి కి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో రామగుండం, నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీ కాంత్ ,, డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు, అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు , ఎస్ ఇ చిన్నారావు , నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు , పబ్లిక్ హెల్త్ మున్సిపల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు. కాగా అంతకుముందు కలెక్టర్ రామగుండం జిల్లా పరిషత్ ప్రాథమిక , ఉన్నత పాటశాల , , దుర్గయ్య పల్లి పాటశాల, గోదావరి ఖని ప్రభుత్వ పాటశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిని పరిశీలించారు. తబితా ఆశ్రమం , మనో చైతన్య , ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించారు.

పర్యావరణ పరిరక్షకుడు జంతు ప్రేమికుడుకి

ఎస్వాగతం పలికిన బి.ఆర్.ఎస్ నేతలు

టీ మీడియా, జూన్ 26, వనపర్తి బ్యూరో : వాతావరణ కాలుష్య నియంత్రణ కొరకు చెట్లు నాటాలి చెట్లు నాటడం వల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు సుఖసంతోష